www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
ఆదివారం
23.02.2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

## తప్పుడు లెక్క అనేవారిది
# తప్పుడు మాట
### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కలంజ్యోతి, హైదరాబాద్ : కులగణన విషయంలో తప్పుడు లెక్క అనే వారిది తప్పుడు మాట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొంతమంది నేతలు అతి తెలివి ప్రదర్శిస్తూ వారి గుర్తింపు కోసం సర్వే లెక్కలు తప్పనేలా మాట్లాడుతున్నారని సొంత పార్టీ నేతలపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేయాలని కులగణన సర్వేను ఏదో రకంగా పట్టాలెక్కించేందుకు తాను తన తల బద్దలుకొట్టుకుంటుంటే.. మళ్లీ తనపైనే రాళ్లు రువ్వే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

2లో

- కులగణనపై పార్టీ నేతలు కొందరు అతి తెలివి ప్రదర్శిస్తున్నారు
- కులగణనను పట్టాలెక్కించేందుకు ప్రయత్నిస్తున్న నాపై రాళ్లు రువ్వుతున్నారు
- నన్ను కూడా తప్పు పడితే మీకే నష్టం
- బీసీ సంఘాలు నన్ను కాపాడుకుంటేనే రిజర్వేషన్లు
- మీరు ముందుంటే రిజర్వేషన్ తీసుకువచ్చే బాధ్యత నాది



# పాలనపై అవగాహనేది?
### రేవంత్ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి


- బోధన్ ఎమ్మెల్సీ ప్రచారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పై విమర్శలు
- కుప్పకూలిన రియల్ రంగం
- గ్యారంటీలు అమలు చేయకుండా చర్చకొస్తావా?
- దమ్ముంటే నెరవేర్చిరా? సీఎంకు కేంద్ర మంత్రి సవాల్

3లో

## పోలీసులపైకి దూసుకెళ్లిన బైక్

- వాహన తనిఖీలు చేస్తున్న ఏఎస్ఐకి తీవ్రగాయాలు
- మద్యం మత్తులో డ్రైవర్ ఘాతకం

2లో





4లో

### ఎమ్మెల్సీ ఎన్నికలకు
## పటిష్టమైన ఏర్పాట్లు
నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

## బీజేపీ వైపు పట్టభద్రుల చూపు

3లో

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి



కలంజ్యోతి
ఆదివారం 23.02.2025

# పోలీసులపైకి దూసుకెళ్లిన బైక్



**కలంజ్యోతి, జగిత్యాల :** జిల్లా కేంద్రం లో వాహ న తనిఖీలు చేస్తున్న పోలీసుల పైకి మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తు లు ద్విచక్రవా హనంపై వచ్చి ఢీకొట్ట డంతో ఏఎస్ఐకి తీవ్ర గా యాల య్యాయి. కాగా.. ఢీకొట్టిన వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులు కూడా తీవ్ర గా యాలపాలైన ఘటన శనివారం రాత్రి జగిత్యాలలో జరిగింది. జగిత్యాల రూ రల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఏఎస్ఐ శంకర్ పోలీస్ సిబ్బందితో కలిసి గొల్లపల్లి రోడ్డులో వాహనాల తనిఖీలు చేపట్టారు. పెగడపల్లి మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన బక్కయ్య, అంజయ్య మద్యం సేవించి ద్వి చక్రవాహనంపై జగిత్యాలకు వస్తుండగా, రోడ్డుపై తనిఖీలు చేస్తున్న పోలీ సులను చూసి ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. మద్యం మత్తులో ఉన్న వారు పోలీసులకు దొరుకొద్దని తమ వాహనాన్ని ఆపకుండా వెళ్లే ప్రయ త్నంలో రోడ్డు మీద వాహనాలు ఆపుతున్న ఏఎస్ఐ శంకర్ ను వాహనంతో ఢీకొట్టారు. దాంతో ఏఎస్ఐ తలకు, కాలికి తీవ్ర గాయాలు కాగా, వాహనంపై ఉన్న బక్కయ్య, ఆంజయ్యకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డుపై గాయాలతో పడిపోయిన ఏఎస్ఐ, బక్కయ్య, అంజయ్య ను చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఏఎస్ఐ ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ సధాకర్ ఆస్పత్రికి చేరుకుని ఏఎస్ఐ శంకర్ ను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# యువతి వివాహానికి ఆర్థికసాయం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద పారిశుద్ధ్య కార్మికురాలు మంద బాలలక్ష్మి, కూతురు మంద అనూష వివాహానికి మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకట రమణ రెడ్డి రూ.10 వేల అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనూష వివాహానికి ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులు ఉండడం వల్ల ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ఒక చీర, రూ.10 వేల ఆర్థిక సాయం అందించామన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంద రాములు, లింగయ్య, కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కడగండ్ల తిరుపతి అడ్వకేట్, రాజయ్య, శీను, శంకర్, చంద్రయ్య, సుమన్, మహేష్,కిష్టస్వామి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తప్పుడు లెక్క అనేవారిది తప్పుడు మాట

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** కులగణన విషయంలో తప్పుడు లెక్క అనే వారిది తప్పుడు మాట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొంతమంది నేతలు అతి తెలివి ప్రదర్శిస్తూ వారి గుర్తింపు కోసం సర్వే లెక్కలు తప్పనేలా మాట్లా డుతున్నారని సొంత పార్టీ నేతలపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు న్యాయం చేయాలని కులగణన సర్వేను ఏదో రకంగా పట్టాలెక్కించేందుకు తాను తన తల బద్దలుకొ ట్టుకుంటుంటే.. మళ్లీ తనపైనే రాళ్లు రువ్వే ప్రయ త్నం చేస్తున్నారని మండిపడ్డారు. కులగణన సర్వే చేయకుండా హాయిగా ఫామ్ హౌస్ లో పడుకు న్నాయన కేసీఆర్ తన పార్టీ నేతల దృష్టిలో మం చోడయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంటే లెక్కనే చేయని తండ్రి, కొడుకు, అల్లుడు మం చోళ్లు అయ్యారన్నారు. ఇంత కష్టపడి కులగ ణన సర్వేచేసినా నన్ను విలన్‌ను చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. బీసీ కులగణనపై అను మానాల నివృత్తిపై హైదరాబాద్ ప్రజాభవన్‌లో బీసీ సంఘాలతో ప్రభుత్వం శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం మాట్లాడా రు. కులగ ణన వద్దనేవాళ్లు ఎలాగు విలన్లే అన్నారు. మీకోసం ప్రయత్నిస్తున్న నన్ను కూడా తప్పు పడితే నష్టం మీకే అని సొంత పార్టీ నేతలపై మండిపడ్డారు. సొంత పార్టీ నేతలే అండగా నిలబడకపోతే సర్వేలో ఎలా ముందడుగు పడుతుందని నిలదీశారు. కు లగణన సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ బీసీ నేతలదేనని స్పష్టం చేశారు. అంతా తానే చూసుకుంటానని అనుకోవ డం సరికాద ని, కులగణన లెక్కలు తప్పు అని విమర్శిస్తున్న వాళ్లకు ఎక్కడికక్కడ సమాధానం చెప్పాలని సూచించారు. బీసీ లెక్కలకు చట్టబద్ధత కల్పించ డంతో తన బాధ్యత అయిపోతుందన్నారు. అక్కడి నుంచి దీన్ని ముందుకు తీసుకువెళ్తారో మీ ఇష్టం అని అన్నారు. బీసీ నేతలు కులాల వారీగా సమా వేశాలు పెట్టుకోవాలని యూనివర్సిటీల్లో మేధా వులతో సెమినార్లు నిర్వహిచాలని ఆదేశించారు. బీసీ కుల సంఘ నేతలు.. ప్రజలందరూ తనను కాపాడుకుంటేనే బీసీ రిజర్వేషన్లు వరిస్తాయని సీఎం వ్యాఖ్యానించారు. రిజర్వేషన్ల విషయంలో ఆ వర్గాలన్ని తనకు రక్షణగా నిలవాల్సిన అవసరం ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను బీసీ రిజర్వేషన్ల కోసం కంకణం కట్టుకుని ఉన్నానని, తనను ముందుకు తీసుకెళ్లాల్సింది మీరేనన్నారు. లేకుంటే బీసీ రిజర్వేషన్ రావని తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే ప్రక్రియను ప్రతిపక్షాలు తప్పుపట్టడం ద్వారా మొత్తం ఈ సర్వేను అడ్డుకోవాలనే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిం చిన సమగ్ర సర్వే విషయంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూ స్తున్నాయని ఆరోపించారు. అయినా వారి కుట్రలు సాగనివ్వబోమని స్పష్టం చేశారు. కులగణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఎందుకు వివరాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 కేటగిరీలుగానే జనాభా శాతాన్ని చెప్పారని..కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో 5 కేటగిరీలు ఉన్నా యన్నారు. ముస్లింలలో ఓబీసీలను గత కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదని గుర్తు చేశారు.



# పౌష్టికాహారం తీసుకోవాలి

## జగిత్యాల ఎంపీడీఓ రమాదేవి

**కలంజ్యోతి, జగిత్యాల :** గ్రామీణ మహిళలు ఆరోగ్యంగా ఉండడానికి కావల్సిన పౌష్టికాహారం ఎలా పొందాలి, వాటిని ఏ విధంగా ఉపయో గించాలనే అంశాలను క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని జగిత్యాల రూరల్ మండల ఎంపీ డీఓ రమాదేవి అన్నారు. మండల సెర్ప్ కార్యాల యంలో ఐకేపీ వీఓఏలకు ఆరోగ్యం పౌష్టికా హారంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళలకు ఆరోగ్యం పట్ల, వారు తీసుకునే ఆహారం, అలవాట్లు, శుభ్రత పట్ల అవ గాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆకారంలో వివిధ రకాల కూరగాయలు, ఆహార పదార్థాలను ఉంచి వాటిపై ప్రత్యేక అవగాహన కల్పించి, బెల్లం, పల్లి పట్టీలు, తీపి పంపిణీ చేశారు. సమావేశంలో ఎంపీడీఓ రమా దేవి, కల్లెడ క్లస్టర్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ శ్రీలక్ష్మి, ఏపీఎం వి.గంగాధర్, కల్లెడ పీహెచ్ సీ. ఏఎన్ఎం శైలజ, సీసీలు గంగారాం, శ్రీనివాస్, రవీందర్, మరియా, స్త్రినిధి అసిస్టెంట్ మేనేజర్ రాణి, సిబ్బంది పద్మ, సురేందర్, అశోక్, రూరల్, అర్బన్ మండలాల వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.






కలంజ్యోతి 3
ఆదివారం 23.02.2025 Local News

# పాలనపై అవగాహనేది?

కలంజ్యోతి, నిర్మల్ :

సీఎం రేవంత్ రెడ్డికి పాలనపై అవగాహనే లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి విమర్శించారు. ఉద యం లేవగానే రాహుల్ ఫోన్ కోసం వేచి చూస్తూ ఢిల్లీ వెళ్లాలా? లేదా? అనే ఆలోచిస్తారే తప్ప రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోరని ఆరోపించారు. మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్, కాంగ్రెస్ అప్పుల ఊబిలోకి తోశాయన్నారు. ఇచ్చిన గ్యా రంటీలు, హామీల అమలు దేవుడెరుగు ఉన్న ఉ ద్యోగులకు, అవసరాలకే రాష్ట్రంలో నిధులు లేవని ఆరోపించారు. తెలంగాణను బంగారుమయం చేస్తానని కుటుంబాన్ని కేసీఆర్ బంగారుమయం చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రియల్ రంగం పూర్తిగా కుదేలయ్యిందన్నారు. కుప్పకూలే పరిస్థితిలో ఉందని మండిపడ్డారు. ఇలా అన్ని రంగాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. ఇచ్చిన గ్యారంటీలు, హామీలను నెరవేర్చకుండా తనతో చర్చకు వస్తాననడం ఆయన చేతకానితనానికి నిదర్శనమన్నారు. గ్యారంటీలు, హామీలను నెరవేర్చి తనతో చర్చకు రావాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు.

**సమస్యల పరిష్కారానికి బీజేపీ సిద్ధం..**

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బోధన్ లో ఉపాధ్యాయుల సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి ప్రసంగించారు. మోదీ నేతృత్వంలో ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులు, నిరుద్యోగులు, రైతులు, రైతు కూలీలు, మహిళల సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. బీఆర్ ఎస్ , కాంగ్రెస్ పార్టీలు శాసనమండలిని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. మహబూబ్ నగర్, హైదరాబాద్ తప్ప రాష్ట్రంలోని 500 మండలాల్లో శాసనమండలి ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. మూడు స్థానాల్లో బీజేపీ పోటీలో ఉందని, సమస్యలను తీర్చే సత్తా తమకే ఉంది కాబట్టే నేరుగా ఉపాధ్యాయులు, విద్యావంతులు, మేధావుల వద్దకు వెళ్లగలుగుతున్నామని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ లో ఆ సత్తా లేకే వెనుకబడ్డాయని పోటీలో లేవని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు, పట్టభద్రులు, విద్యావంతులు, ఉద్యోగస్థులు, నిరుద్యోగులు కీలక పాత్ర పోషించనున్నారని చెప్పారు. రాజ్యాంగం ఉపాధ్యాయులకు శాసనమండలి ద్వారా గౌరవాన్ని ఇచ్చిందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో సామాజిక చైతన్యం, అక్షరాస్యత పెంపొందించే విషయంలో ఉపాధ్యాయులే కీలకపాత్ర పోషించేవారని చెప్పారు.



**గెలిపించి బాసటగా నిలవండి..**

మహిళలకు రూ. 2500, నిరుద్యోగ భృతి రూ. 4వేలు, రైతులకు, రైతు కూలీలకు సహకారం, ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షలు, ఉద్యోగాల భర్తీ, స్కూటీలు ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ రేవంత్, రాహుల్ గ్యారంటీలు, హామీలన్నీ శుద్ధ అబద్ధాలేనని 14 నెలల్లో తేలిపోయిందని మండిపడ్డారు. ఉపాధ్యాయులకు డిఎలు, జీతాలు తదితర సమస్యలను కూడా పరిష్కరించే స్థాయి వీరికి లేకుండాపోయిందని మండిపడ్డారు. మార్పు రావాలంటే అది మోదీ నేతృత్వంలోని బీజేపీతోనే సాధ్యమని అన్నారు. మూడు శాసనమండలి ఎన్నికల్లో మేధావులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు తమను గెలిపించి బాసటగా నిలిస్తే ప్రభుత్వ విధానాలను ఎండగట్టడంలో మరింత బలం సమకూరుతుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అమరవీరుల ఆకాంక్షలు, నీతివంతమైన ప్రభుత్వం అధికారంలోకి రావాలని కేంద్రమంత్రి ఆకాంక్షించారు. మోదీ నేతృత్వంలో సుభిక్ష పాలన అందించే అభ్యర్థులను గెలిపించుకుందామని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మధ్యప్రదేశ్ లో మూడోసారి, గోవాలో మూడోసారి, గుజరాత్ లో ఆరోసారి, హరియాణాలో మూడోసారి ఇలా అనేక రాష్ట్రాల్లో బీజేపీ నీతివంతమైన ప్రభుత్వాలు అధికారం చేపట్టాయని చెప్పారు. తెలంగాణ ప్రజల మనోభిప్రాయాలను గౌరవించే అభ్యర్థులను గెలిపించాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.







## బీజేపీ వైపు పట్టభద్రుల చూపు

- రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి
- విద్య, ఉపాధి, సంక్షేమానికి భారతీయ జనతా పార్టీ మొదటి ప్రాధాన్యత
- అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

**కలంజ్యోతి, జగిత్యాల :** బీజేపీ వైపు పట్టభద్రుల చూపు ఉందని విద్య, ఉపాధి, సంక్షేమానికి భారతీయ జనతా పార్టీ మొదటి ప్రాధాన్యత కల్పించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, నియోజకవర్గం ఇన్ చార్జి భోగ శ్రావణి అన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఉమ్మడి కరీంనగర్నిజామాబాద్ఆదిలాబాద్మెదక్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల భాగంగా జగిత్యాల నియోజకవర్గం రాయికల్ పట్టణ కేంద్రంలో మీడియా సమావేశాన్ని శ్రావణి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ... అబద్ధపు హామీలతో గద్దెనెక్కినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రులకి ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైనందున ఉమ్మడి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన మల్కా కొమురయ్యకు, అంజిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, కుర్మా మల్లరెడ్డిరెడ్డి, మచ్చ నారాయణ, గోపాల్ జి,రాజారెడ్డి, సమల్ల సతీష్, బన్న సంజీవ్, కున్నారపు భూమేష్, సింగం సతీష్, కడార్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




## టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్
- ఇల్లంతకుంట మండల కేంద్రంలో టాలెంట్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరణ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24, 25 తేదీలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్టులు విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. 24న సిరిసిల్ల డివిజన్ వ్యాప్తంగా 25న వేములవాడ డివిజన్ వ్యాప్తంగా టాలెంట్ టెస్ట్ ఉంటుందన్నారు. టాలెంట్ టెస్టులు పరీక్ష ఫీజు రూ.30 ఉంటుందని తెలిపారు. టాలెంట్ టెస్ట్ లో పాల్గొనే విద్యార్థులు ఫిబ్రవరి 23 తేదీలోపు ఎస్ఎఫ్ఐ నాయకులు, సంబంధిత పాఠశాలలో వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు గుండెల్లి కళ్యాణ్ 7815924830, జాలపల్లి మనోజ్ 9441760430, మల్లారపు ప్రశాంత్ 9908246341 ను సంప్రదించాలని కోరారు.

## లక్ష్మీనరసింహుడికి సునీతారెడ్డి పూజలు

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నర్సాపూర్ నియోజకవర్గంలోని కౌడిపల్లి మండలం ముట్రాజ్ పల్లి గ్రామంలో నిర్వహించే మల్లికార్జునస్వామి జాతర వార్షికోత్సవంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరగబోయే లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలను గ్రామస్తులందరూ ఘనంగా నిర్వహిస్తారన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంచాలని స్వామివారిని వేడుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు

## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



**కలంజ్యోతి, నిర్మల్ :** ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై పాత్రికేయులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పా టు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19,107 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందులో 17,141 మంది పట్టభద్రులు, 1,966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 149 పోస్టల్ బ్యాలెట్ లు వచ్చాయన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎన్నికల సామాగ్రిని ఈనెల 26వ తేదీన ఎన్నికల అధికారులకు అప్పగిస్తామన్నారు. ఆదివారం నుంచి 26వ తేదీ వరకు ఓటరు గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేస్తామన్నారు. ఓటరు ఓటు వినియోగంపై అవగాహన పెంపొందించడానికి ఆర్డీఓ కార్యాలయంలో 24, 25వ తేదీల్లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మాస్టర్ ట్రైనర్లచే రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈడిఎం నదీం, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# పటిష్టమైన ప్రణాళికతో ఎన్నికల నిర్వహణ

## జగిత్యా ఎస్పీ అశోక్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** పటిష్టమైన ప్రణాళికతో, ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ చేపడుతున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అధికారులు, సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో డీఎస్పీలు, సీఐ పోలింగ్ ముగిసిన తరువాత భద్రతాపరంగా చేయాల్సిన ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవాల్సిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ కి సంబందించి 71 పోలింగ్ కేంద్రలో 36,423 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డీఎస్పీలు రఘుచందర్, రాములుచ సీఐలు రాంనరసింహారెడ్డి, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, రిజర్వ్ ఇన్ స్పెక్టర్ వేణు పాల్గొన్నారు.





# లక్ష్యసాధనకు శ్రమించాలి

## జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్



**కలంజ్యోతి, జగిత్యాల :** విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా లక్ష్యసాధనకు శ్రమించాలని జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చనీ, తద్వారా పెద్ద ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి కలెక్టర్ సత్యప్రసాద్ బాస చేశారు. ఈ సం దర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు బోధించిన పాఠాలను కలెక్టర్ శ్రద్ధగా విన్నారు. విద్యార్థుల పనితీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. దీంతోపాటు నిద్రించే సమయంలో విద్యార్థులతోనూ మాట్లాడా రు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ ను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురుకులాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. గురుకులంలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని శుచి, శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. వంటకు నాణ్యమైన సరుకులను వాడాలని, పిల్లల భోజనం విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నా రు. విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే కలెక్టర్ నిద్రించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు.



# మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

## ప్రకటించిన నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు

కలంజ్యోతి, నిర్మల్ : జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ లో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు శనివారం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దుర్గ భవాని నూతన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ పట్టభద్రుల సిట్టింగ్ స్థానం మళ్లీ కైవసం చేసుకుందామని అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు భవాని నేతృత్వంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు చేతుల మీదగా ఆయా మండలాలకు అధ్యక్షుల నియామక పత్రాలను అందజేశారు. జిల్లా కాంగ్రెస్ మహిళా ఉప అధ్యక్షురాలుగా తన్నే లక్ష్మి , కడెం మండలం మాదాసు సురేఖ, సోన్ మండలం రేఖ, నిర్మల్ పట్టణం వాసవి, కుబీర్ మండలం నికిత రాథోడ్, కుంటాల మండలం గంగామణిలను నియమిస్తూ నియామక పత్రాలు అందజేసారు. ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కష్టపడి పని చేయాలని సూచించారు.

